**This Question Paper consists of 32 questions and 8 printed pages.**

**Roll No.** | | | | | | | | | | | | |

**Code No. 53/S/O/T**

**Set - A**

# TELUGU

# తెలుగు

# (205)

**Day and Date of Examination** ________________________

**Signature of Invigilators** 1. ________________________

2. ________________________

సూచనలు :

1. అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నాపత్రంలోని తొలి పుటపై వేయాలి.
2. ప్రశ్నపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్నపత్రం తొలిపుట పై భాగంలో పుటల సంఖ్యతో సరిపోయిందో లేదో సరిచూచుకోవాలి. ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నది, లేనిది కూడ సరిచూచుకొనవలెను.
3. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు **A, B, C, D** అనే నాలుగు జవాబులున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీకిచ్చిన సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు వేరుగా సమయాన్ని కేటాయించలేదు. అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువు లోపల జవాబులు వ్రాయాలి.
5. సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్లు అనర్హులుగా గుర్తింపబడతారు.
6. ప్రశ్నపత్రం యొక్క కోడ్ నెం. **Code No. 53/S/O/T-A** సమాధాన పత్రం మీద రాయాలి.

# TELUGU

# తెలుగు

# (205)

సమయం : **3** గంటలు　　　　　　　　　　　　　　　　　　గరిష్ఠ మార్కులు: **100**

---

గమనిక:

1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు మార్కులు సూచింపబడ్డాయి.
3. నిర్దేశిత సమయంలోనే జవాబులు వ్రాయాలి.

---

బహుళైచ్ఛిక ప్రశ్నలు: వీటి సమాధానాలు మీ జవాబుపత్రంలో రాయాలి.　　　　**10 x 1 = 10 మా.**

**1.** భాస్కర శతకం రాసిన కవి ఎవరు?

(A) వేమన　　　　(B) బద్దెన

(C) మారద వెంకయ్య　　　　(D) భర్తృహరి

**2.** కవి కోకిల బిరుదున్న కవి ఎవరు?

(A) గురజాడ　　　　(B) జాషువా

(C) దాశరథి　　　　(D) కరుణశ్రీ

**3.** తుల్య భాగ జననం ఏ గ్రంథం లోనిది?

(A) భీమేశ్వర పురాణం　　　　(B) కాశీ ఖండం

(C) నైషధం　　　　(D) హర విలాసం

**4.** "చదువని వాడగ్నుండగు" అన్నదెవరు?

(A) ప్రహ్లాదుడు　　　　(B) హిరణ్య కశిపుడు

(C) చండా మార్కులు　　　　(D) లీలావతి

5. కృష్ణుడు తండ్రిని కొనమన్న పుస్తకం ఏది?

(A) ఇంగ్లీషు (B) తెలుగు

(C) చరిత్ర (D) జాగ్రఫీ

6. జంఘాల శాస్త్రి ఉన్న పాఠం ఏది?

(A) శాస్త్రి దృష్టి (B) లలిత కళలు

(C) స్వభాష (D) కొంగ ఎండ్రి కథ

7. ఒలంపిక్ క్రీడల పుట్టుక ఏ దేశంలో జరిగింది?

(A) గ్రీస్ (B) ఇంగ్లాండు

(C) ఫ్రాన్సు (D) జర్మనీ

8. "జంబుకం" అంటే ఏమిటి?

(A) కుక్క (B) నక్క

(C) పులి (D) తోడేలు

9. దుర్గాబాయి జన్మించిన సంవత్సరం ఏది?

(A) 1912 (B) 1916

(C) 1901 (D) 1911

10. నిత్యాపము అనేది ఏమిటి?

(A) కొలను (B) నది

(C) గ్రామం (D) సముద్రం

11. గురజాడ దేశ భక్తి గురించి ఏం చెప్పాడు? 5

**లేదా**

తాళ్లపాక తిమ్మక్క రచనల గురించి రాయండి.

12. శ్రీరాముడు విల్లు ఎక్కుపెట్టిన విధం తెల్పండి. 5

**లేదా**

శిల్ప కళ గురించి వివరించండి.

13. సుపర్ణుని గురించి తెల్పండి. 4

**లేదా**

మీ మాతృ భాష తెలుగు గొప్పదనం తెల్పండి.

14. శివ తాండవ దృష్యం వర్ణించండి . 4

**లేదా**

ఎంట్రి తెలివిని వివరించండి.

15. టి.వి. మాధ్యమం గురించి తెల్పండి. 4

**లేదా**

దుర్గాబాయి వ్యక్తిత్వంలో మీకు నచ్చినదేదో తెల్పండి.

16. కింది వాటిల్లో ఆరింటికి జవాబులు రాయండి. 6x3=18

అ. విద్య గొప్పదనం

ఆ. తుల్యా భాగుడు

ఇ. ప్రహ్లాదుని భక్తి

ఈ. శతక లక్షణాలు

ఉ. శాస్త్రి దృష్టి

ఊ. పర్యావరణం

ఎ. గిరిజనుల ఆహారపు అలవాట్లు

ఏ. రాత ప్రయోజనాలు

ఐ. చా. సో. రచనలు

ఒ. ఏకత్వం అంటే ఏమిటి

**17.** కింది వాటిల్లో ఒక దానికి ప్రతి పదార్థ తాత్పర్యాలు రాయండి. **5**

(A) దానము సేయ గోరిన వదాన్యున కీయగ శక్తి లేనిచో
నైన పరోపకారమునకై యొక దిక్కున దెచ్చియైన నీ
బూనును, మేఘు డంబుధికి బోయి జలంబుల దెచ్చి యీయడే
వాన సమస్త జీవులకు వాంఛిత మింపె సలార భాస్కరా!

**లేదా**

(B) వెలుతురు బాకు తాకిడికి విచ్చిన చిక్కని కాళ రాత్రి గుం
డెలు జిలు జిల్లనన్ రుధిర నిర్ఘరి పారె, దిగంగనా ముఖ
మ్ముల నవ కుంకుమ ప్రభలు మెచ్చెను తామర మొగ్గలట్లు, త
ల్పులు తెరువుండు, రండు, పిలువుండు శయించిన వారి నెల్లరన్

**18.** పార్వతీశంలో నీకు నచ్చిన అంశాలేవి? **5**

**లేదా**

నిడదవోలు స్టేషనులో పార్వతీశం పాట్లు

**19.** థామస్ కుక్ కంపెనీతో పార్వతీశం అనుభవాలు **4**

**లేదా**

బారిష్టర్ పార్వతీశం నవలలో ఒక హాస్య సన్నివేశం

**20.** కింది వాటిల్లో రెంటికి జవాబులివ్వండి. **2x3= 6**

(A) పార్వతీశం బాల్యం

(B) పార్వతీశానికి స్నేహితుడి బోధ

(C) మొక్కపాటి నరసింహ శాస్త్రి

**21.** కింది వాటిల్లో ఒక దానికి 10 వాక్యాల జవాబు రాయండి. **3**

(అ) ప్రజాస్వామ్యంలో ఎన్నికలు.

(ఆ) నేటి విద్యా విధానంలో రావలసిన మార్పులు

(ఇ) గ్రామాభివృద్ధికై కలెక్టరుకు వినతి

**22.** కింది పద్యానికి భావం రాయండి. **3**

(A) కులములోన నకడు గుణవంతుడుండెనా

కులము వెలయు వాని గుణము చేత

వెలయు వనము లోన మలయజంబున్నట్లు

విశ్వదాభిరామ వినుర వేమ.

**లేదా**

(B) కింది గద్యం చదివి, దాని కింద ఉన్న ప్రశ్నలకు జవాబులు రాయండి.

గాంధీజీ జాతీయ నాయకుడు. ఆయన ఎన్నో ఉద్యమాలు చేసి స్వాతంత్ర్యం సాధించాడు. అందుకే ఆయన మహాత్ముడు, జాతి పిత అయ్యాడు. శాంతి, అహింసలకు ఆయన ప్రతినిధి.

**ప్రశ్నలుః**

(A) గాంధీజీ స్వాతంత్ర్యం ఎలా సాధించాడు?

(B) మన జాతి పిత ఎవరు?

(C) బాపూజీ దేనికి ప్రతినిధి?

**23.** (A) కింది రెండు పలుకుబళ్లకు అర్థాలు రాసి, వాక్యాల్లో ప్రయోగించండి. **2x2=4**

అ. కాకతాళీయం ఆ. మేలుకొల్పు

ఇ. కాలికి బుద్ధి చెప్పు ఈ. పండ్లు నూరు

**లేదా**

(B) కింది వాటిల్లో రెంటిని సోదాహరణంగా వివరించండి.

అ. నామ వాచకం ఆ. ద్రుత ప్రకృతికం

ఇ. కంఠ్యాలు ఈ. ఆకాంక్ష

**24.** రూపకం లేక లాటాను ప్రాసాలంకారాన్ని వివరించండి. **2**

**25.** తేట గీతి పద్య లక్షణాలు తెల్పండి. **3**

లేదా

"ఒకచో నేలను బవ్వళించు, నొకచో నొప్పారు పూ సెజ్జవై" దీనిలో గణాలు గుర్తించి, అది ఏ పద్య పాదమో, దానిలోని యతి ప్రాసాదులు తెల్పండి.

**26.** కింది వాటిల్లో రెండింటి విగ్రహ వాక్యాలు, సమాస నామాలు తెల్పండి. **2**

(అ) మంచి మాట (ఆ) భారత దేశం

(ఇ) త్రివర్ణాలు (ఈ) ఆట పాటలు

**27.** కింది వాటిల్లో రెంటి సంధి విశేషాలు తెల్పండి. **2**

A. అ. ఒక్కొక్క ఆ. ఇట్లనె

ఇ. ఏకైక ఈ. దాసోహం

లేదా

B. "హనుమంతుడు సముద్రం దాటాడు. ఆయన శక్తి ఆశ్చర్యకరం". - పై వాక్యాల్లోని భాషా భాగాలు గుర్తించండి.

**28.** కింది వాటిల్లో ఒక దానికి వ్యుత్పత్తి, అర్థం రాయండి. **1**

అ. అంబుధి ఆ. జానకి

ఇ. నిర్జరులు ఈ. ఖగము

**29.** కింది పదాలకు ప్రకృతి-వికృతులు రాయండి. **2**

అ. అమ్మ ఆ. పర్వం

ఇ. దిష్టి ఈ. వంగడం

**30.** (A) కింది వాటిల్లో రెంటికి నానార్థాలు రాయండి. **2**

అ. స్నేహం    ఆ. కొమ్మ

ఇ. గుణం    ఈ. పన్ను

**లేదా**

(B) కింది వాటిల్లో రెంటికి పర్యాయ పదాలు రాయండి.

అ. స్వస్తి    ఆ. ఇల

ఇ. రత్నాకరం    ఈ. పక్షి

**31.** మీ పాఠ్యాంశాల ఆధారంగా ఖాళీలు పూరించండి. **3**

అ. శాస్త్రి దృష్టికి _______ ఒక మూలాధారం.

ఆ. కళ అనగా _______

ఇ. సమాచారం _______ ముడి పదార్థం వంటిది

**32.** కింది పదాలను నిఘంటు క్రమంలో అమర్చి వాటి అర్థాలు రాయండి. **3**

అ. వారు    ఆ. ఇంత

ఇ. హరి    ఈ. జాబు

ఉ. ఇకపై    ఊ. మేను